TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల శనివారం 12 అక్టోబర్ 2024 పేజీలు : 5 వెల : 2.00











మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్‌ను
స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA



























## లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో ఉచిత అల్పాహార పంపిణీ



**-ఘనంగా లయన్ దుర్గాప్రసాద్ జన్మదిన వేడుకలు....**

**గజ్వేల్ అక్టోబర్ 11(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ ప్రభుత్వ దవాఖాన వద్ద లయన్స్ క్లబ్ ఆఫ్ స్నేహ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత అల్పాహార పంపిణీ నాలుగవ సంవత్సరం 104 రోజుకు చేరుకుంది ఈ కార్యక్రమంలో పాల్గొన్న లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మన్ గోలి సంతోష్ మాట్లాడుతూ మానవసేవే మాధవసేవ అని ప్రతిరోజు ప్రభుత్వ దావఖాన వద్ద రోగులకు వారి బంధువులకు అల్పాహారం అందజేయడం జరుగుతుందని అలాగే ఈరోజు ప్రముఖ సంఘ సేవకుడు, రాజకీయవేత్త లయన్ దుర్గాప్రసాద్ జన్మదిన సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి అల్పాహారంతో పాటు పండ్లు ,బ్రెడ్ అందజేయడం జరిగిందని దుర్గాప్రసాద్ సేవలు అభినందనీయమని అన్నారు, తలకొక్కుల చంద్రకళ లక్ష్మణ్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ అందరి మన్నన పొందుతున్న లయన్ దుర్గాప్రసాద్ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఉప్పల మెట్టయ్య, లయన్ నేతి శ్రీనివాస్, లయన్ మల్లేశం గౌడ్ లయన్ దొంతుల సత్యనారాయణ, లయన్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## దుర్గా దేవి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్



**వేములవాడ, అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ రూరల్ మండలం హన్మజిపేట గ్రామంలో నవ దుర్గా సేవాసమితి,శ్రీ దుర్గా యూత్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ సంధర్బంగా ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.అమ్మవారి దివ్య ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో ఉండాలని వేడుకున్నారు.

## నరేందర్ రెడ్డి కలిసి దసరా శుభాకాంక్షలు కొలన్ హన్మంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,11,(మన వార్త)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి దసరా శుభాకాంక్షలు తెలియజేసిన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో ఎన్ఎంసి కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొలన్ జీవన్ రెడ్డి, సిహెచ్. జీత్తయ్య ముదిరాజ్, సత్తి రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, నరేష్, విక్రమ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# డప్పుల పంపిణీ...



**కోనరావుపేట అక్టోబర్ 11 (మన వార్తా ప్రతినిధి)**

రాజన్న సిరిసిల్ల జిల్లా కొనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామం లో రాజన్న సిరిసిల్ల కాంగ్రెస్ కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు కేతిరెడ్డి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో మాదిగ సామాజిక వర్గానికి దప్పుల పంపిణీ చేయడం జరిగింది. ముమ్ముందు ఇంకా ఏ లాంటి సహాయ సహకారాలు కావాలన్నా తమ దృష్టికి తీసుకురావాలని అన్నారు. ఇట్టి కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు లంబ రాజు జిల్లా కార్యదర్శి తాళ్లపెల్లి ప్రభాకర్, ముత్యాల శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి,రాజయ్య, తిరుపతి రెడ్డి, శోభన్, సిర్రం బాలయ్య, మనోహర్, కళ్యాణ్,లింగం, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## వేములవాడ లో దుర్గా దేవి ని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్..



**వేములవాడ, అక్టోబర్ 11 (మన వార్త ప్రతినిధి నందు రావు):**

వేములవాడ పట్టణంలో భగవంతు రావు నగర్ లో అమ్మ భవాని ఉత్సవ కమిటీ, బిజిఆర్ యూత్,సుభాష్ నగర్ లోని శ్రీ దేవి మహంకాళి యూత్,టైగర్ యూత్,శివసేన నగర్ లో శివ సేన యూత్,రామ మందిర్ వీధిలో రామ మందిర్ బాయ్స్ యూత్,శాస్త్రి నగర్ లో,వాసవి నగర్ లో లవ్లీ ఫ్రెండ్స్ యూత్ అసోసియేషన్,వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న దుర్గా దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ పాల్గొని అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సంధర్బంగా ఉత్సవ కమిటీ సభ్యులు,అర్చకులు అమ్మవారి తీర్థ ప్రసాదాలను అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించారు.

## తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందనున్న విద్య వ్యవస్థ



**మహబూబ్ నగర్. అక్టోబర్ 11. (మన వార్త ప్రతినిధి):**

జడ్చర్ల నియోజకవర్గం నూతన విద్యా విధానానికి నాంది.తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చెందనున్న విద్య వ్యవస్థ. నిరుపేద విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధన అందించేలా మా ప్రభుత్వ లక్ష్యం: మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.పెద్దాయి పల్లి లో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు శంకుస్థాపన చేసిన రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ,ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఇంటిగ్రేటెడ్ విద్యా విధానంలో భాగంగా నేడు జడ్చర్ల నియోజకవర్గంలో నూతనంగా నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల భవన నిర్మాణానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర %=ఒదీ% శాఖ మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరై శంకుస్థాపన చేశారు.ఇట్టి కార్యక్రమంలో ఎమ్మెల్యేలు జనంపల్లి అనిరుధ్ రెడ్డి యెన్నం శ్రీనివాస్ రెడ్డి మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్ల కొత్వాల్ , జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి , జిల్లా ఎస్పీ డి జానకి , జడ్చర్ల మార్కెట్ కమిటీ చైర్మన్ జ్యోతి అల్వాల్ రెడ్డి పాల్గొన్నారు.

## స్వశక్తితో యువత వ్యాపారం వైపు అడుగులు వేయడం అభినందనీయం



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,11,(మన వార్త)**

125 – గాజుల రామారం డివిజన్ గాజుల రామారం రాచకొండ రజక ధోబీ ఘాట్ వద్ద రాచకొండ సాయి కుమార్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన "శ్రీ మహాకాల్ లాండ్రి సర్వీసెస్" అధునాతన లాండ్రీని ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ యువత స్వశక్తితో వ్యాపారం వైపు అడుగులు వేసి అభివృద్ధిని సాధించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్,మూసా ఖాన్, ఇమ్రాన్ బేగ్, చెట్ల దివాకర్, బోయిని మహేష్, సమ్మయ్య యాదవ్, నారాయణ, లక్ష్మణ్, సయ్యద్ అసిఫ్, ప్రవీణ్, ప్రసాద్, జునైద్, గౌస్, మహిళా అధ్యక్షురాలు సంధ్యా రెడ్డి, దుర్గా, రజక సంఘం సభ్యులు రాచకొండ నర్సింగ్ రావు, సత్తయ్య, గోపాల్, రాజు, సంతు, సింగారం మల్లేష్, జూకంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## దసరా పండగ పురస్కరించుకుని వృద్ధులకు పేదలకు వస్త్రదానం



**వేములవాడ అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

శనివారం దసరా పండగ సందర్భంగా మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు నందగిరి కృష్ణవేణి భాను శర్మ అందించిన దోవతులు శుక్రవారం రోజున పేదలకు వృద్ధులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అలాగే మొన్న జరిగిన సద్దుల బతుకమ్మ పండగను పురస్కరించు కుని పేదమహిళలకు కూడా చీరలపంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ట్రస్ట్ నిర్వాహకులు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు మధు మహేష్ డాక్టర్ బెజ్జంకి రవీందర్ పొలాస రాజేందర్ చల్లా సత్తయ్య నక్క వేణు ఎండి మన్నాన్ తదితరులు పాల్గొన్నారు.

## సాంకేతిక పరిజ్ఞానంతో భవిష్యత్తులో విద్యార్థులకు మంచి భవిష్యత్తు



**బోయిన్పల్లి అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి జయరపు శ్రీధర్)**

బోయిన్పల్లి మండల కేంద్రంలో గల ప్రభుత్వ మోడల్ పాఠశాల మరియు కళాశాల ప్రిన్సిపల్ రఘునాథ్ అన్నారు. బోయిన్పల్లి మండల పరిధిలోని ఆదర్శ పాఠశాల మరియు కళాశాలలో చదువుతున్న విద్యార్థులకు వృత్తి విద్యలో భాగంగా, మీడియా అండ్ ఎంటర్టైన్మెంట్ కు సంబంధించిన ఇంటెన్షిప్ ప్రోగ్రాంలో విద్యార్థులు పాల్గొన్నారు విద్యార్థులకు దసరా సెలవులలో 10 రోజులపాటు ఇంటెన్షిప్లో విద్యార్థులకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నారు. ఈ సమావేశమలో ప్రిన్సిపాల్ మాట్లాడుతూ మీడియా ఎంటర్టైన్మెంట్ అండ్ బ్యూటీ అండ్ వెల్నెస్ విద్యార్థులకు ప్రయోగపూర్వ పరిజ్ఞానం ఏర్పాటుతోందన్నారు. విద్యార్థులు జీవితంలో సొంతంగా నిలబడేందుకు విద్యార్థులకు ఎంతోగానో మేలు జరుగుతుంది. విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని, ప్రిన్సిపల్ కోరారు ఇంటెన్షిప్ ప్రోగ్రాంలో వృత్తి విద్య ఉ పాధ్యాయులు, సాయికుమార్ మరియు లావణ్య, అజంతా ఫోటో స్టూడియో నిర్వాహకుడు రవీందర్ విద్యార్థులు పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలలో ఎమ్మెల్యే కోణంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 (మన వార్తా ప్రతినిధి)**

మహిళలతో కలిసి బతుకమ్మ ఆడిన ఎమ్మెల్యే కూనంనేని, టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు, జిల్లా కార్యదర్శి సాబీర్ పాషాకొత్తగూడెం . తెలంగాణ సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకగా ప్రకృతిని, పూలను ఆరాధించే పండుగ బతుకమ్మ అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. గురువారం సాయంత్రం కొత్తగూడెం మహిళల ఆధ్వర్యంలో జరిగిన సద్దుల బతుకమ్మ వేడుకల్లో ఎమ్మెల్యే కూనంనేనితో కలిసి పాల్గొన్న నాగా సీతారాములు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రమంతా గ్రామ గ్రామాన అక్క చెల్లెలు సంబరంగా నిర్వహించుకునే పూల పండగ బతుకమ్మ అన్నారు. బతుకమ్మ పాటలతో ఆటలతో తమ సంతోషాన్ని ఇతరులతో పంచుకునే సామాజిక సంబురం ఈ పండగ అని కొనియాడారు. పూలనే దేవతగా కొలిచే గొప్ప సంస్కృతి, సాంప్రదాయం మన తెలంగాణకే దక్కిందన్నారు. తెలంగాణ ఆత్మగౌరవం, అస్తిత్వానికి ప్రతీకగా ఈ పండుగ నిలుస్తుందనీ స్పష్టం చేశారు. మహిళలందరూ భక్తిశ్రద్ధలతో బతుకమ్మ సంబరాలు జరుపుకోవాలని కోరారు. ఆ గౌరీ మాత ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో పరిరవిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, మహిళలు పెద్ద ఎత్తున సంఖ్యలో పాల్గొన్నారు

## ఉజ్వల సింగరేణి కార్మికుల పాత్ర కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే కోనంనేని



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 ( మన వార్తా ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం సింగరేణి ఉజ్వల భవిష్యత్తుకు సమిష్టిగా శ్రమించాలి తెలంగాణకు తలమానికమైన సంస్థను అభివృద్ధివైపు నడిపిద్దాం కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం, ప్రభుత్వం దృష్టి సారించాలి కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేనిఉజ్వల సింగరేణి–కార్మికుల పాత్ర" కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎమ్మెల్యే కొత్తగూడెం : సింగరేణి సంస్థ పురోభివృద్ధి, ఉజ్వల భవిషతుకు కార్మికులు, ఉద్యోగులు, అధికారులు సమిష్టిగా శ్రమించాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు, గుర్తింపు సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు కూనంనేని సాంబశివరావు సూచించారు. సింగరేణి సంస్థ ఆధ్వర్యంలో భూగర్భగనులు, ఉపరితల గనులు, అనుగుంద విభాగాల్లో శుక్రవారం నిర్వహించిన 'ఉజ్వల సింగరేణి..కార్మికుల పాత్ర' కార్యక్రమానికి అయన ముఖ్యఅతిధిగా హాజరై మాట్లాడారు. ఇటీవల కాంట్రాక్టు కార్మికులకు సాధించిన లాభాలవాట, పీఎల్ఆర్ బోనస్, పండుగ అడ్వాన్సులు, వివిధరకాల అలవెన్సులు సాధించి పెట్టింది సుదీర్ఘ చరిత్ర ఉన్న ఏఐటీయూసీనేని, యూనియన్ కొమరయ్య, విఠల్ రావు వంటి నాయకుల కృషి ఉందని గుర్తుచేశారు. కార్మికులకు, కార్మిక కుటుంబాలని, ఉద్యోగులకు, అధికారులకు దసరా శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సహపంక్తి భోజనాల కార్యక్రమాన్ని కూనంనేని ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ భద్రాద్రి జిల్లా గౌరవ అధ్యక్షులు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, గుర్తింపు సంఘం నాయకులు కె రాజ్ కుమార్, దమ్మాలపాటి శేషయ్య, వంగ వెంకట్, జి వీరాస్వామి, వట్టికొండ మల్లికార్జున్రావు, ఎస్ వి రమణమూర్తి, గట్టయ్య, సందెబోయిన శ్రీనివాస్, రాములు, కిష్టోఫర్, మధుకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

# వన్ విన్డో స్టడీ ఇన్ అబ్రాడ్ 2.0



**మహబూబ్ నగర్. అక్టోబర్ 11. (మన వార్త ప్రతినిధి):**

వచ్చిన అవకాశాలు అందిపుచ్చుకోవాలి అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని సుదర్శన్ కన్వెన్షన్ హాల్ లో స్టడీ అబ్రాయిడ్ ఫేయిర్ 2.0 పేరు తో జయప్రకాశ్ నారాయణ కాలేజీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విదేశాల్లో చదవాలని ఆసక్తి ఉన్న వారికి ఇది గొప్ప అవకాశం అని, బ్యాంకు ద్వారా కూడా లోన్లు వస్తాయని ఆయన చెప్పారు.వన్ విండో పేరుతో ఆర్గనైజ్ చేస్తున్న వీరి ద్వారా మీరు ఉన్నత చదువులకు విదేశాలకు వెళ్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఆయన చెప్పారు.ఇలాంటి కార్యక్రమాలు ఎక్కువగా మెట్రో పాలిటన్ పట్టణాల్లో మాత్రమే జరిగేవని, కానీ గత సంవత్సరం నుంచి మన మహబూబ్ నగర్ లో కూడా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తున్నారని ఆయన చెప్పారు.ఈ కార్యక్రమానికి ముఖ్య భూమిక పోషిస్తూ, వివిధ దేశాల్లో ఉన్న గొప్ప యునివర్సిటీ ప్రతినిధులను ఇక్కడ కు రప్పించి, మహబూబ్ నగర్ పిల్లల భవిష్యత్తు కోసం కృషి చేస్తున్న జయప్రకాష్ నారాయణ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్ ని,వన్ విండో నిర్వాహకులు యం. వినయ్ గారిని ఆయన అభినందించారు.అంతకుముందు జయప్రకాష్ నారాయణ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో జయప్రకాష్ నారాయణ కళాశాల చైర్మన్ కె ఎస్ రవికుమార్, డైరెక్టర్ రామారావు, వన్ విండో యం విజయ్, హర్షవర్ధన్ రెడ్డి,పెద్ద విజయ్ కుమార్,జోసెఫ్, డీసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ,పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, వివిధ యూనివర్సిటీల ప్రతినిధులు పాల్గొన్నారు.

## గండీడ్ మండల నూతన అంబేద్కర్ సంఘం కమిటీ ఎన్నిక



నూతన అధ్యక్షులుగా హస్నాబాద్ వెంకటయ్య మహిళా అధ్యక్షురాలుగా వేపూరి అమృతమ్మ ప్రధాన కార్యదర్శిగా కామి వెంకట్ రాములు ఉపాధ్యక్షులుగా పగిడ్యాల్ ఎం. నర్సింలు దొడ్డే రాములు ముశ్రీఫా నర్సింలు వెన్నచేడ్ వడ్ల కృష్ణ చిట్టెల బసప్ప సల్కర్ పేట్ నాగరాజు కొమ్ము మల్లేష్ కోశాధికారిగా దొడ్డే కేశవ్ సంయుక్త కార్యదర్శులుగా సల్కర్ పేట్ పకీరయ్య బల్సూర్ గొండ లక్ష్మయ్య మన్సూర్ పల్లి మెట్టు మొగులయ్య సాలర్ నగర్ జోగు రాములు చిన్న వార్వల్ కట్టెల దస్తయ్య కన్వీనర్స్ గా గుముడాల చెన్నప్ప పసుల శ్రీనివాస్ మహరాజ్ సలహాదారులుగా కప్లపూర్ ఆశన్న జంగాళ్ల వెంకటయ్య పగిడ్యాల్ బోరు కృష్ణయ్య కుందేటి కిష్టన్న గండీడ్ మల్కయ్య కొండాపూర్ దస్తయ్య వెన్నచేడ్ దశరథ్ పెద్దవార్వాల్ వార్డ్ మెంబర్ రాములు హస్నాబాద్ చంద్రన్న మిగత గ్రామాల నుంచి వచ్చిన వారిని సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## కొడుకులు లేక తండ్రి చితికి నిప్పు పెట్టిన కూతురు



**చందుర్తి. అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
కంటికి రెప్పలా కాపాడే కన్న తండ్రి ఒక్కసారిగా దూరమైతే ఆ బాధ వర్ణణాతీతం . ప్రతి తండ్రి నాకు ఒక్క కొడుకు ఉంటే బాగుంటుంది అనుకుంటాడు. శ్వాస విడిచాక కొడుకే కదా నిప్పు పెట్టేది.... కానీ కొడుకులు లేని వాళ్ళ పరిస్థితి ఏంటి,కిష్టంపేట లో కన్నా తండ్రి అనారోగ్యంతో చనిపోగా.పుట్టెడు దుఃఖంతో తండ్రికి కూతురు తలకొరివి పెట్టింది. ఈ హృదయ విదారక ఘటన రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కిష్టంపేట లో వెలుగుచూసింది. పూర్తి వివరాల్లోకి వెళితే.. కిష్టంపేట గ్రామానికి చెందిన రాపర్తి ఈశ్వరయ్య (ఈశ్వర్ )75 వృత్తి రీత్యా కుట్టు మిషన్ కూడుతూ జీవనం సాగిస్తున్నాడు . గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ శుక్రవారం చనిపోయాడు. మృతుడికి కుమారులు లేక పోవడంతో కూతురు ప్రణాళి తండ్రి చితికి నిప్పు పెట్టింది.ఇది ఇలా ఉంటే.. ఆర్థిక ఇబ్బందులు, అనారోగ్యంతో మంచన పట్టిన ఇంటి పెద్ద మరణించడంతో ఆ కుటుంబం రోడ్డున పడినట్టు అయింది. దీంతో బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు . మొకానపెల్లి దేవరాజు. వంకాయల కార్తీక్.మ్యాదరి రాములు. లాగిశెట్టి నరేష్. లాగిశెట్టి నాగేశం.బాణాల లక్ష్మా రెడ్డి. పోతుగంటి రఘు పతి. మ్యాదరి లక్ష్మి రాజం. మ్యాదరి తిరుపతి. అనుపల బాబు, ఆది మల్లేశం. బండ మల్లేశం.నాగుల గంగయ్య. కోరుతున్నారు.

## ఘనంగా దేవీ నవరాత్రుల ఉత్సవాలు




**కుత్బుల్లాపూర్,అక్టోబర్,11,(మన వార్త)**
కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 127 డివిజన్ మరియు 128 డివిజన్ పరిధిలోని ఎల్. ఎస్ ఫంక్షన్ హాల్, గిరి నగర్ వాసుల ఆహ్వానం మేరకు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని,ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు బుయ్యని. శివ కుమార్, ప్రకాష్,శ్యామ్ బాబు, వెంకటేష్,భాస్కర్,గిరి,శ్రీనివాస్ ముదిరాజ్,మురళి,నాగరాజ్, రమేష్,మదన్ గౌడ్,మల్లేష్ మరియు తదితరాలు పాల్గొన్నారు.

## గుడి ప్రారంభోత్సవంలో పాల్గొన్న మాజీజాతీయ బీసీ కమిషనర్




**అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి**
ఆమనగల్ మున్సిపాలిటీలో 3వ వార్డులో సాకిబండ తాండలో నూతన గుడి ప్రారంభం ఉత్సవంలో పాల్గొన్న మాజీ జాతీయ బీసీ కమిషన్ సభ్యులు తల్లోజు ఆచారి సాకిబండ తండలో నూతనంగా నిర్మించిన తుల్జా భవాని గుడి ప్రారంభ కార్యక్రమం లో పాల్గొని హిందూ బంధువులందరికి దసరా శుభాకాంక్షలు తెలియజేస్తూ భక్తిశ్రద్ధలతో హిందు ధర్మాన్ని రక్షిస్తూ నిరంతరం హిందూ పండుగలను ఎంతో ఘనంగా జరుపుకోవాలని రానున్న రోజుల్లో మన పిల్లలను హైందవ ధర్మం గురించి భక్తి గురించి తెలియజేపాలని తండవాసులను ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో యువత పాల్గొని హిందూ ధర్మాన్ని రక్షించాలని పిలిపుయడం జరిగింది వారితో పాటు ఆమనగలు మున్సిపాలిటీ చైర్మన్ రాంపాల్ నాయక్ ,వైస్ చైర్మన్ దుర్గయ్య ,కౌన్సిలర్స్ చెన్నకేశవులు ,గోరటి నరసింహ,రవి రాథోడ్ ,బాలు,శేఖర్ ,గోపాల్ ,వినోద్ , మణిపాల్ ,పత్యా నాయక్ ,బిజెపి నాయకులు కార్యకర్తలు భార్య తన పాల్గొనడం జరిగింది.

## ప్రాణాంతకంగా మారినా రోడ్లు....



**జహీరాబాద్, అక్టోబర్ 10 (మన వార్త):** జహీరాబాద్ శివారు జాతీయ రహదారులతో పాటు, చుట్టు ప్రక్కల గల గ్రామీణ రోడ్లు పూర్తిగా ధ్వంసం కావడంతో వాహన ప్రమాదాలు సంభవించి ప్రజలు చనిపోతున్నారు. ప్రణాంతకంగా మారిన రోడ్లతో ప్రజల ప్రాణాలు పోవడంతో పాటు, తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నప్పటికి ప్రభుత్వ అధికారులు కానీ, ప్రజా ప్రతినిధులు కానీ ఏ మాత్రం పట్టించుకోవడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రమాద సంఘటనలు చూసి ప్రజలు చలించి పోతున్నా అధికారుల బాధ్యతలో మాత్రం కదలికలు రావడంలేదు. రోడ్లన్నీ గుంతలమయమై పోయాయి. వాహనాలు ఏమాత్రం అదుపు తప్పినా కాళు ్ళ, చేతులు విరిగి పోవడం, తలకు తీవ్ర గాయాలై ప్రాణాలు పోవడంతో కుటుంబ సభ్యులు రోడ్డున పడుతున్నారు. రోడ్డు ప్రమాదం వలన ఇంత ఘోర సంఘటనలు జరిగినా అధికారులు, ప్రజా ప్రతినిధులు ఏ మాత్రం చలించడం లేదు. ప్రజలకు మాయమాటలు చెప్పి, మత్తులో ముంచి ఓట్లు వేయించుకుని అందెలమెక్కిన ప్రజా ప్రతినిధులు సొంత సంపాదనకే పరిమితమై, అధికారుల వద్ద, కాంట్రాక్టర్ల వద్ద కమిషన్లు వసూలుతో, కుటుంబ ఆస్తులు పెంచుకోవడానికే పరిమితమయ్యారన్న ఆరోపణలు కోకొల్లలుగా వినిపిస్తున్నాయి. విద్యావంతులు, సామాజిక ప్రేమికులు, మానవ అభిమానులు మేల్కొని, పాలకులను ప్రశ్నించక పోతే, భవిష్యత్తులో పాలకుల దోపిడీకి అడ్డులేకుండా పోతుందని, సామాన్య ప్రజల రక్షణకు పెను ప్రమాదం ఏర్పడే పరిస్థితి వస్తుందని నిస్సహాయ ప్రజలు హెచ్చరిస్తున్నారు.

## దేవీ నవరాత్రుల ఉత్సవాలు



**కుత్బుల్లాపూర్,అక్టోబర్,11,(మన వార్త)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 130 డివిజన్ సుభాష్ నగర్ పరిధిలోని ఫాక్స్ సాగర్ లో సౌథం రాయ్ ఆధ్వర్యంలో నెలకొల్పిన అమ్మవారి విగ్రహాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలో పాల్గొని, ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని అమ్మవారిని కోరిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు ద్వారంపూడి నాగి రెడ్డి, బాలాజీ, సాయి రాజ్ వర్మ, భాస్కర్ రెడ్డి, మహిళ నాయకురాలు తులసి, యువజన నాయకులు శ్యామ్ ,వెంకట్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా కోక్కుల ప్రసాద్ నియామకం



**వేములవాడ అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**
బీసీ ఆజాది యూత్ ఫెడరేషన్ జిల్లా కన్వీనర్ గా వేములవాడ పట్టణానికి చెందిన కొక్కుల ప్రసాద్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షులు జక్కని సంజయ్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు, ఈరోజు జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఈ నియామకం చేపట్టినట్లు వారు తెలిపారు. గ్రామ గ్రామాన బీసీలను చైతన్య పరుస్తూ ఉద్యమాన్ని బలోపేతం చేయాలని సూచించారు, ఈ సందర్భంగా తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జాతీయ అధ్యక్షులకు కోక్కుల ప్రసాద్ కృతజ్ఞతలు తెలియజేశారు.

## భక్తిశ్రద్ధలతో దేవి నవరాత్రి ఉత్సవములు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అక్టోబర్ 11 ( మనవార్త ప్రతినిధి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ దసరా పండగను పురస్కరించుకుని శ్రీదేవి నవరాత్రి ఉత్సవములను సుజాతనగర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద అమ్మవారి పూజా కార్యక్రమాలు ప్రతిరోజు ఎంతో భక్తి శ్రద్ధలతో జరుగుతున్నాయి.గత తొమ్మిది రోజులుగా అర్చకులు చొప్పకట్ల జనార్దన్ శర్మ ఆధ్వర్యంలో ఉదయం సాయంత్రం వేళల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు.తొమ్మిది రోజుల నుండి అమ్మవారు ప్రతిరోజు ఒక అవతారంలో భక్తులకు దర్శనమిస్తున్నారు.పీటల మీద కూర్చుని దంపతులు భక్తులు దీక్ష పరులు అమ్మవారి మండపం వద్దకు వచ్చి పూజ కార్యక్రమంలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుంటున్నారు మండపం ఎదురుగా సాంస్కృతికి సంప్రదాయ బద్దంగా బతుకమ్మ ఆటపాటలు తో మహిళలు పిల్లలు సందడి చేస్తున్నారు దీంతో పండుగ వాతావరణం కనిపిస్తుంది శుక్రవారం అమ్మవారు చండీ అవతారంలో సాయంత్రం మహాకాళి అవతారంలో దర్శనమిచ్చారు.నేడు జమ్మి పూజ ఉంటుంది సుజాతనగర్ మండలంలోని వీధులలో అమ్మవారి ఊరేగింపు ఘనంగా భక్తి శ్రద్ధలతో మంగళ వాయిద్యాలతో ఆటపాటలతో జరుగుతుంది ఆదివారం సాయంత్రం మహా అన్నదాన కార్యక్రమం జరుగుతుందని కమిటీ నిర్వాహకులు తెలియజేశారు.

## మహిషాసుర మర్దిని దేవి అలంకరణలో అమ్మవారి దర్శనం



**అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి.**
కల్వకుర్తి పట్టణంలోని శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవి దేవాలయంలో శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఈరోజు తొమ్మిదవ రోజు అమ్మవారు మహిషాసుర మర్ధిని దేవి రూపంలో భక్తులకు దర్శనం ఇవ్వడం జరిగింది.ఈ పవిత్రమైన రోజు అమ్మవారి వేడుకల ముగింపును సూచిస్తుంది. హిందూ పురాణాల ప్రకారం, నవరాత్రి, దుర్గాపూజను చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకుంటారు. ఇదే రోజున దుర్గా దేవి మహిషాసురుడిని మట్టుబెట్టిన రోజు.అనంతరం మహా మంగళ హారతి తీర్థప్రసాద వితరణ, విచ్చేసిన భక్తులకు భోజన ప్రసాదం ఏర్పాటు చేయడం జరిగింది.సాయంత్రం మహిళలచె దాండియా, కోలాటం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.దేవాలయాల ట్రస్ట్ చైర్మన్ శ్రీ జూలూరి రమేష్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలోఉత్సవ కమిటీ అధ్యక్షులు గంప శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి నారాయణరాజు, దాచేపల్లి నితిన్ కుమార్, కోశాధికారులు పానుగంటి నవీన్, సంబు తరుణ్, వాస మనీష్, ఉత్సవ కమిటీ ముఖ్య సలహాదారులు దాచేపల్లి శ్రీనివాసులు, సంబు ముత్యాలు, వాస శేఖర్, గంధం కిరణ్ ప్రసాద్, గందె రవి, కల్వ రమేష్, గుబ్బ వెంకటేష్, కంది ప్రవీణ్, గార్లపాటి శ్రీనివాసులు, జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, శివ జగదీశ్వర్ మరియు, ఆర్యవైశ్య సంఘం , అవోప, వాసవి క్లబ్ మరియు అనుబంధ సంస్థల సభ్యులు పాల్గొన్నారు.

## లింగన్నపేట లో ఆది శ్రీనివాస్ ప్రత్యేక పూజలు



**గంభీరావుపేట ఆగస్టు 11 మన వార్త ప్రతినిధి**
ప్రభుత్వ విప్ శాసనసభ సభ్యులు ఆది శ్రీనివాస్ ఈ రోజున లింగన్నపేట గ్రామంలో రాధాకృష్ణ నివాసంలో శ్రీ దుర్గా మాత అమ్మవారి పూజా కార్యక్రమంలో చండీయాగం లో పాల్గొన్నారు,ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశ ప్రజలు సుఖ సంతోషాలతో పాడిపంటలతో అన్ని జీవరాసులు సుభిక్షంగా ఉండాలని అమ్మవారిని వేడుకొన్నారు, ప్రజలందరూ హైందవ ధర్మాన్ని పాటిస్తూ జీవితంలో ముందుకు పోవాలని సూచించారు, అమ్మవారి మహిషాసురుని అంతమందించడం అంటే చెడుపైన మంచి గెలుపుగా భావించాలని కొనియాడారు, ఈ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ ఫలాలు అందించడం కోసం ఎప్పటికప్పుడు కృషి చేస్తుందని ఈ సందర్భంగా అన్నారు, దసరా అంటే భారతదేశంలోనే ఇది ఒక పెద్ద పండుగ అని విజయానికి సంకేతం అని ఈ సందర్భంగా వారు అన్నారు ఈ దేశ ప్రజలకు ఈ రాష్ట్ర ప్రజలకు ప్రతి ఒక్కరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు యండి హమీద్ బ్లాక్ కాంగ్రెస్ ఇంచార్జి దొమ్మాట నరసయ్య వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొమిరిశెట్టి విజయ తిరుపతి వైస్ చైర్మన్ పాతూరు అంజిరెడ్డి డైరెక్టర్ యండి అజామ్ జిల్లా ఉపాధ్యక్షులు కొమరిశెట్టి తిరుపతి జిల్లా ప్రధాన కార్యదర్శి మూల రామచంద్రారెడ్డి లింగన్నపేట గ్రామ శాఖ అధ్యక్షులు కాస శ్రీనివాస్ మండల యూత్ అధ్యక్షులు గంగి స్వామి పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ (గౌరీ) శంకర్ కొత్తపల్లి చంద్రం తాజుద్దీన్ శంకర్ రాజనర్సింహారెడ్డి రాజనర్సు ధమ్మ శ్రీనివాసు అక్క పెల్లి బాలయ్య సీనియర్ నాయకులు జంగం రాజులు బంగ్లా రాజు గౌడ్ మేడ భాస్కర్ రాజబోయిన లచ్చయ్య కూడెల్లి లక్ష్మణ్ గణేష్ అస్మిరా భాస్కర్ నాంపల్లి మరియు వివిధ గ్రామాల అధ్యక్షులు పార్టీ కార్యకర్తలు గ్రామ పెద్దలు పురోహితులు పాల్గొన్నారు.

## వాలీబాల్ టోర్నీ విజేతలకు బహుమతులు ప్రధానం చేసిన చైర్మన్ భాస్కర్ రావు




సత్యహరిశ్చంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ జూపల్లి గ్రామంలో ముగిసిన క్రీడోత్సవాలు సర్కిల్ లెవల్ వాలీబాల్ టోర్నమెంట్ జూపల్లి గ్రామంలో మూడురోజులపాటు గాంధీజీ యువజన సంఘం మరియు వాలీబాల్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది.ఈ టోర్నమెంట్ లో 14 గ్రామాల యువకులు పోటీలో పాల్గొన్నారు. మొదటి విజేతగా రంగాపూర్ తండా రెండోవ విజేత జూపల్లి టీమ్ లు నిలిచారు. వీరికి మొదటి బహుమతి 10116/- వెల్దండ %ూాజూ% చైర్మన్ భాస్కర్ రావ్ మరియు రెండొవ బహుమతి 5116 /- సత్య హరిశ్చంద్ర ఫౌండేషన్ చైర్మన్ జూపల్లి రాములు యాదవ్ అందించారు.ఈ కార్యక్రమం లో వెంకటయ్య యాదవ్ ఎర్ర పల్లి మాజీ సర్పంచ్ సాయి కుమార్ గాంధీజీ యువజన సంఘం అధ్యక్షులు పరంజ్యోతి కమిటీ సభ్యులు వెంకటేష్ ఇమ్రాన్ కుమ్మరి నరేష్ ఇర్ఫాన్ తిరుపతి సిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## మల్కాజిగిరి నియోజకవర్గం ప్రజలకు మల్కాజిగిరి దసరా పండుగ శుభాకాంక్షలు



**-మర్రి రాజశేఖర్ రెడ్డి...**

మల్కాజ్గిరి జిల్లా అక్టోబర్ 11 మన వార్త ప్రతినిధి సుందర్ రాజ్ : తెలంగాణకు దసరా ఒక ప్రత్యేకమైన వేడుక అని అన్నారు. ఎంచుకున్న లక్ష్యాన్ని చేరుకునే వరకు విశ్రమించకూడదనే స్ఫూర్తితో, చెడు మీద మంచి విజయానికి సంకేతంగా విజయ దశమిని జరుపుకుంటారని తెలిపారు.ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు, సిరి సంపదలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షిస్తూ ప్రజలందరికి దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు.

# జమ్మికుంటలో చండీయాగం..



**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి)**

శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో శ్రీ దేవి శరణు రాత్రు ఉత్సవాల్లో భాగంగా శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి మూలవిరాట్ కు అభిషేకం మరియు దుర్గాదేవి మండపం వద్ద చండీయాగం శ్రీ చెన్నకేశవ స్వామి ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు తదనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,భవాని మలదారులు పాల్గొన్నారు.

## పల్లెల్లో నిరంతరం గస్తీ -దసరా వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి




**-24 గంటలు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు..**

**-పాజులు నగర్ వట్టెంలా నూకలమర్రి హనుమాజీపేట మర్రి పెల్లి గ్రామాలలో 5 బృందాలుగా డ్రంక్ అండ్ డ్రైవ్**

**-తనిఖీలు ఉంటాయని వెల్లడించిన రూరల్ ఎస్ఐ మారుతి....**

**వేములవాడ అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

దసరా పండుగ వేడుకలను వేములవాడ రూరల్ మండల ప్రజలు ప్రశాంతంగా వాతావరణంలో జరుపుకోవాలని వేములవాడ రూరల్ ఎస్సై మారుతి పిలుపునిచ్చారు.వేములవాడ రూరల్ మండలాల్లోని నూకలమర్రి ఫాజుల్ నగర్, వట్టెముల, మర్రిపల్లి, పలు గ్రామాలలోవిస్తృతంగా డ్రంక్ డ్రైవింగ్ నిర్వహిస్తామని తెలిపారు. మద్యం సేవించి వాహనాలను నడుపుతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వానహనాలు ఇవ్వద్దని సూచించారు. ప్రజలు సంతోషంగా దసరా వేడుకలు జరుపుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఉద్యోగాల కోసం సన్నద్ధం అయ్యో యువత అనవసరంగా గొడవలు పడి కేసుల్లో ఇరుక్కోవద్ద న్నారు. ముఖ్యంగా నేర చరిత కలిగిన వారు, రౌడీ షీటర్స్ వేడుకలను ఆసరాగా తీసుకుని ఎలాంటి చర్యలకు పాల్పడ్డ వారిపై కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు పీడీ యాక్ట్ నమోదు చేస్తామనీ హెచ్చరించారు.

## దసరా రోజు ముమ్మర డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు..



**బహిరంగ ప్రదేశాలలో ఎవరు కూడా మద్యం సేవించకూడదు.**

**ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపకూడదు..**

**వేములవాడ పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ సముద్రాల రాజు..**

**వేములవాడ అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్)**

వేములవాడ పట్టణ ప్రజలు దసరా పండుగను శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ పోలీస్ శాఖ తరఫున కోరారు. వాహదారులు అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, కుటుంబానికి తీరని బాధ ను మిగల్చకూడదని పేర్కొన్నారు.పాత నేరస్థుల మీద నిఘా పెంచటం జరిగిందని అన్నారు. ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, చట్ట పరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు.దసరా పండుగరోజు పోలీస్ పెట్రోలింగ్,డ్రంకెన్ డ్రైవ్, వాహన తనిఖీలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. పట్టణ ప్రజలు శాంతి యుతంగా ఇంటిలోనే దసరా ఉత్సవాలను జరుపుకోని పోలీస్ శాఖకు సహకరించాలని తెలిపారు.దసరా చెడు పై మంచి విజయం సాధించిన దానికి గుర్తుగా కుటుంబ సభ్యులందరం కలిసి ఈ దసరా కి ఆయుధపూజ చేసే సమయంలో ఒక ప్రతిజ్ఞ చేద్దాం.ట్రాఫిక్ రూల్స్ పాటిద్దాం, హెల్మెట్, సీటు బెల్టు పెట్టుకుందాం.మద్యం తాగి వాహనం సడపరాదు ఇది ప్రమాదానికి సూచిక.

## అందరివాడు అభివృద్ధికి అండగా నిలిచేవాడు ఎర్ర శ్రీనివాస్..




**వేములవాడ,అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

వేములవాడ ఆర్యవైశ్య మహాసభ వేములవాడ పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో నిలబడ్డ వేములవాడ పట్టణానికి చెందిన ఎర్ర శ్రీనివాస్ ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈనెల 13వ తారీకున జరిగే వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల్లో నిచ్చెన గుర్తుకు వేసి తనను గెలిపించాలని అన్నారు. తనను గెలిపిస్తే ఆ పట్టణ ఆర్యవైశ్యుల అభివృద్ధికి తోడ్పడుతానని హామీ ఇచ్చారు. ఆర్యవైశ్యులకు సేవ చేయాలని ఉద్దేశంతో ఈ అధ్యక్ష బరిలో నిలిచాను అని అన్నారు. తనను గెలిపించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని స్థానిక ఆర్యవైశ్యులను కోరారు.

# కాకతీయ విద్యార్థుల అ"పూర్వ" కలయిక..



**- 15 సంవత్సరాల తర్వాత కలిసిన విద్యార్థులు...**

**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):**

సమాజంలో తల్లీ,తండ్రీ,గురువు దైవంతో సమానమని అంతటి గురువులను కలుసుకోవడం సంతోషంగా ఉందని కాకతీయ పూర్వ విద్యార్థులు అభిప్రాయపడ్డారు.జమ్మికుంట పట్టణంలోని ఒక ఫంక్షన్ హాల్ లో 2008-09 సంవత్సరాలకి చెందిన కాకతీయ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాకతీయ విద్యాసంస్థల అధినేత ఆవిరినేని సుధాకర్ రావు,జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ తక్కళ్ళపల్లి రాజేశ్వర్ రావు,పట్టణ సీఐ వరంగంటి రవి హాజరయ్యారు.అనంతరం వారు మాట్లాడుతూ ఏ వ్యక్తికైనా తల్లిదండ్రులు మొదటి గురువులైతే,విద్యను బోధించిన గురువు రెండవ గురువని,నవ మాసాలు మోసి కనీ పెంచితే,భాహ్య ప్రపంచానికి క్రమశిక్షణ,మంచి నడవడిక ఎలా ఉండాలో తెలియజేసేది గురువు అని,జీవితంలో మరపురాని రూపం బాల్యం అని అలాంటి బాల్యంలో చదువు చెప్పిన గురువులను సన్మానించడం గొప్ప విషయమని అన్నారు.పదిహేను సంవత్సరాల తర్వాత కలుసుకున్న స్నేహితులు చిరునవ్వులతో,ఆత్మీయ పలకరింపులు,ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు.తమకు విద్యాబుద్ధులు చెప్పిన నాటి గురువులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు.వివిధ వృత్తులలో ప్రభుత్వ,ప్రైవేటు ఉద్యోగాలలో స్థిరపడిన పూర్వ విద్యార్థులు తాము చదువుకున్న పాఠశాలలో కలసి తిరిగి తమ అనుబంధాలను స్మరించుకున్నారు.తమ విద్య,వైవాహిక,ఉద్యోగ జీవిత విశేషాలు కుటుంబ నేపథ్యాల విషయాల గురించి తెలుసుకొని,ఆనందోత్సాహాలతో గడిపారు.ఈ కార్యక్రమములో అధ్యాపకులతో పాటు విద్యార్థులు పాల్గొన్నారు.

## దసరా పండుగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి..



**-పట్టణ సీఐ వరంగంటి రవి...**

**జమ్మికుంట, అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):**

దసరా పండగ ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని పట్టణ సీఐ రవి మోత్కులగూడెం ప్రజలకు సూచించారు.జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని మోత్కులగూడెంలో గ్రామ పెద్దలు, ప్రజల తో సిఐ సమావేశం నిర్వహించారు.దసరా పండుగ సందర్భంగా ఎలాంటి గొడవలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని సిఐ తెలిపారు. ఎవరైనా రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేసిన అనవసరమైన గొడవలకు తెరలేపిన చట్టపరమైన కేసులు నమోదు చేస్తామని సూచించారు. ప్రజలందరూ ప్రశాంత వాతావరణంలో దసరా పండుగ వేడుకలు నిర్వహించుకొని మిగతా వారికి ఇబ్బంది కలగకుండా సంతోషంగా ఉండాలని తెలిపారు. ఈ సందర్భంగా మండల ప్రజలందరికీ సీఐ రవి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. విజయదశమి మీ జీవితాల్లో విజయాలను చేకూర్చాలని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు పొనగంటి మల్లయ్య, పిఏసిఎస్ చైర్మన్ పొనగంటి సంపత్, పొనగంటి సారంగం, బిట్ల మోహన్, పొనగంటి విజయ మల్లయ్య, గ్రామ పెద్దలు తదితరులు ఉన్నారు.

## హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సబ్బని..




**- విద్య, వైద్యం, ఉపాధితో పాటు క్రీడలకు ప్రాధాన్యత.**

**హుజురాబాద్,అక్టోబర్ 11( మన వార్త ప్రతినిధి):**

హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో గతంలో ఎన్నడూ లేని విధంగా వినూత్న ఒరవడితో కూడిన సరికొత్త రాజకీయం సాగుతోంది. ఈ తరహా నిజమైన అభివృద్ధి రాజకీయానికి ప్రముఖ సామాజికవేత్త, మల్టీ నేషనల్ కంపెనీ "జెన్ పాక్ట్" గ్లోబల్ వైస్ ప్రెసిడెంట్ సబ్బని వెంకట్ తెర తీశారు. ప్రజలకు మౌలికంగా అవసరమైన విద్య, వైద్యం తో పాటు ఉపాధి కల్పనకు అడుగులు పడాలని ఓవైపు డిమాండ్ చేస్తూనే. మరోవైపున తన శక్తి మేరకు సమాంతర ప్రభుత్వాన్ని ఆయన నడిపిస్తున్నారు. ఈ క్రమంలోనే యువతను క్రీడల్లో ప్రోత్సహించాలనే సందేశాన్ని అందిస్తున్నారు. శాతవాహన యూనివర్సిటీ మాజీ క్రికెట్ కోచ్ దివంగత లవన్ కుమార్ స్మారకార్థం హుజురాబాద్ పట్టణ ప్రభుత్వ హైస్కూల్లో క్రికెట్ ట్రోఫీని నిర్వహించి.. విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ సందర్భంగా సబ్బని వెంకట్ మాట్లాడిన మాటలు నియోజకవర్గ రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమవుతున్నాయి. గిట్టని కొందరు అసూయతో ఫ్లెక్సీలను చించి వేయడం సరికాదని అభిప్రాయపడుతున్నారు. సబ్బని మార్క్ పాలిటిక్స్హుజురాబాద్ నియోజకవర్గ పరిధిలో యువత ప్రజలకు అండగా నిలిచేందుకు పిలుపు దూరంలోనే అందుబాటులో ఉంటున్నారు. హుజురాబాద్ పట్టణ కేంద్రంలో జరిగిన అగ్ని ప్రమాద బాధితులైన చిరు వ్యాపారస్తులకు అందరికంటే ముందే సాయాన్ని ప్రకటించి.. స్థానిక నాయకత్వం సైతం సాయం చేసేలా చేశారు. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు సబ్బని వెంకట్ శుక్రవారం ఒక ప్రకటనలో దసరా శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ ప్రజలందరికీ దుర్గామాత ఆశీస్సులు ఉండాలని, అందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని కోరుకున్నట్టు వెల్లడించారు.హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు దసరా శుభాకాంక్షలు తెలిపిన సబ్బని.

## స్థానిక ఆర్యవైశ్యుల చూపు సిద్ధంశెట్టి వేణు వైపు..




**-మీ ఇంటిలో ఒకడినై ఉంటా...**

**-సిద్ధంశెట్టి వేణు...**

**వేములవాడ,అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**

రాజన్న సిరిసిల్ల వేములవాడ ఆర్యవైశ్య మహాసభ వేములవాడ పట్టణ అధ్యక్షునిగా ఎన్నికల్లో నిలబడ్డ వేములవాడ పట్టణానికి చెందిన సిద్ధంశెట్టి వేణు ను గెలిపించుకుంటామని ఆర్యవైశ్యులు ముక్తకంఠంతో అంటున్నారు. ఆర్యవైశ్యుల అభ్యున్నతే ప్రధాన ధ్యేయంగా పనిచేస్తానని ఆయన వాగ్దానం చేశారు . వేములవాడ అధ్యక్షునిగా గెలుపు దిశలో ఉండడం పట్ల సిద్ధంశెట్టి వేణు,ఆర్యవైశ్యులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనా రాబోవు ఎన్నికల్లో సిద్ధంశెట్టి వేణు గెలుపు ఖాయమని, భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆర్యవైశ్యులు ముందే ప్రకటించడం విశేషం. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్యవైశ్యుల అభ్యున్నతికి కృషి చేస్తానని, మీ కుటుంబంలో ఒకడినై ఉంటానని అన్నారు.

## ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా...



**-ఆర్యవైశ్య ఎన్నికల ప్రచారంలో తనదైన ముద్ర వేసుకుంటున్న దైత సతీష్ కుమార్..**

**వేములవాడ,అక్టోబర్ 11 ( మన వార్త ప్రతినిధి దెబ్బేటి ప్రవీణ్ )**ఒక్క అవకాశం ఇవ్వండి అభివృద్ధి చేసి చూపిస్తా అంటున్న దైత సతీష్ కుమార్. వేములవాడ పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్ష ఎన్నికల ప్రచారంలో తనదైన ముద్ర వేసుకుంటున్న దైత సతీష్ కుమార్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేను మీ మనిషిని అని,మీలో ఒకడినని అంటూ ఒక్క అవకాశం ఇచ్చి గెలిపించండి అభివృద్ధిలో మీకు అండగా ఉంటానని అన్నారు. ఎన్నో సంవత్సరాలుగా ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారాన్ని చూపిస్తానని హామీ ఇస్తున్నారని అన్నారు. 13న జరగబోయే వేములవాడ పట్టణ అధ్యక్ష ఎన్నికల్లో ఆటో గుర్తుకే ఓటు వేసి భారీ మెజారిటీతో తనను గెలిపించాలని అన్నారు.

## ఎల్లారెడ్డిపల్లి పంచాయతీ కార్యదర్శిపై దాడి :పోలీస్ స్టేషన్ లో పిర్యాదు

**వెంకటాపూర్ అక్టోబర్ 11** మండలం లోని ఎల్లారెడ్డిపల్లి గ్రామ పంచాయతీ కార్యదర్శి రమేష్ పై అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గురువారం దాడి చేశారు. ఈ క్రమంలో గ్రామ కార్యదర్శి రమేష్ శుక్రవారం ఉదయం వెంకటాపూర్ పోలీస్ స్టేషన్ లో సదురు వ్యక్తులపై పిర్యాదు చేశారు. సద్దుల బతుకమ్మ సందర్బంగా గ్రామంలో కార్యదర్శి ఏర్పాట్లు చేపట్టారు. ఏర్పాటు లో భాగంగా బతుకమ్మ ఆట స్థలం వద్ద డి జే ఏర్పాటు చేసారు. ఈ క్రమంలో కొంత సేపటికి డి జే పని చేయకపోవడం తో మద్యం మత్తులో ఉన్న కొంపెల్లి దేవేందర్ రెడ్డి , బోయిని సుధాకర్ లు కార్యదర్శి పై దాడి చేసినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు.